

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 21 జనవరి 2025 పేజీలు 11


## జీహెచ్ఎంసీ పార్కు స్థలం అన్యాక్రాంతంపై
# మేయర్ ఆగ్రహం
### ఖాళీ స్థలాలను కబ్జాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లో జిహెచ్ఎంసి కి చెందిన పార్కు స్థలం అన్యాక్రాంతం పై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేయర్ అన్యాక్రాంతం అయిన పార్కు స్థలాన్ని డిసి ప్రశాంతి, ఇతర విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో గల పార్కు స్థలంలో బయట ఉన్న జిహెచ్ఎంసి బోర్డు ను ఓ ప్రైవేట్ వ్యక్తి తొలగించి అట్టి బోర్డును ఎవరికీ కనిపించకుండా పెట్టి జిహెచ్ఎంసి పార్కు స్థలంలో పైప్ లైన్ వేసి కూరగాయలు పండించుకుంటున్నట్లు పరిశీలినలో మేయర్ దృాఎష్టికి వచ్చింది. పార్కు పక్క ఫ్లాట్ వ్యక్తి తన సరిహద్దులో పెద్ద ప్రహరీగోడ నిర్మించుకోవడంతో నిచ్చెన వేసుకొని పార్కులోకి దిగి ఖాళీ స్థలంలో కూరగాయలు పండించుకుంటున్నట్లు తెలిసింది. ప్రైవేటు వ్యక్తి

మిగతా 2లో

## హౌసింగ్ బోర్డ్ స్థలాల వేలంపాటను
# అడ్డుకుంటాం
### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గడిచిన సంవత్సర కాలంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధిని అటుకెక్కించి ప్రభుత్వ స్థలాలను అమ్మకానికి పెట్టి కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి కెపిహెచ్బి కాలనీలోని ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్న వేణుగోపాల స్వామి ఆలయ మండపాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు సీజ్ చేసిన విషయాన్ని తెలుసుకొని స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిపి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేణుగోపాల స్వామి ఆలయాన్ని పరిశీలించారు. అదేవిధంగా హౌసింగ్ బోర్డు లోని జిహెచ్ఎంసి ఆధీనంలో ఉండే రమ్య గ్రౌండ్ పార్కు స్థలాన్ని సైతం హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులు పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రజల సౌకర్యార్థం కెపిహెచ్బి కాలనీలో మహిళా పార్కులు, చిల్డ్రన్ పార్కులను , ఆట స్థలాలను క్రికెట్ గ్రౌండ్ లను ఏర్పాటు చేశామన్నారు అదేవిధంగా. రేవంత్ రెడ్డి సర్కార్ హౌసింగ్ బోర్డ్ స్థలాలను అమ్మకానికి పెట్టి కోట్ల రూపాయలు దండుకోవడం దారుణమన్నారు. హౌసింగ్ బోర్డ్ స్థలాలలో ప్రజాప్రయోజనార్థం 10% భూములను గుడులకు బడులకు పార్కులకు కేటాయించాలని ఎలాంటి కేటాయింపులు చేయకుండా వేలం పాటలు ఏ విధంగా వేస్తారని ప్రశ్నించారు. ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్న దేవాలయ మండపానికి ఎవరికీ చెప్పకుండా ఎలా సీజ్ చేస్తారని కనీసం పంచనామా జరపకుండా ఆలయ సిబ్బందికి కమిటీకి చెప్పకుండా అధికారులు ఎలా సీజ్ చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ధోరణి మార్చుకోకపోతే ఈనెల 24 వ తారీఖున జరిగే వేలం పాటను అడ్డుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, శ్యామల రాజు, రాజేష్,పవన్, పి.ఎల్ ప్రసాద్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని వర్ధంతికి పకడ్బందీగా ఏర్పాట్లు
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకల ఏర్పాట్లను ఏలాంటి తప్పిదాలు లేకుండా పకడ్బందీగా చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఈనెల 30వ తేదిన బాపూఘాట్లో నిర్వహించే మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని చేపట్టవల్సిన పనులు,ఏర్పాట్లపై డి.ఆర్.ఓ.తోకల్సి టూరిజం,పోలీస్,రెవెన్యూ,ఆర్. అండ్ బి.,విద్యుత్,జి.హె చ్.ఎం.సి.,విద్యాశాఖ, సమాచార శాఖ అధికారులతోకల్సి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్,రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రులు,ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని,వేడుకల్లో ప్రోటోకాల్ను తప్పక పాటించాలన్నారు. గత అనుభవాలును దృష్టిలో ఉంచుకుని,ఏక్కడకూడా తప్పిదాలు జరుగకుండా అధికారులు నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను నిర్దేశించిన సమయానికి పూర్తిచేసి,అందుబాటులో ఉంచాలన్నారు. బాపూఘాట్, ఫోటో మెమోరియల్ ఆడిటోరియం,మహాత్మాగాంధీ విగ్రహన్ని పూలతో అందంగా ఆలంకరించాలని,ఏప్పటికప్పుడు రెండు ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని,పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. తాగునీరు,నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ఉండాలని,లైన్ డిపార్టుమెంట్ అధికారులు ముందుగా బాపూఘాట్కు వెళ్ళి పరిశీలించాలన్నారు. ఏంట్రీ, ఏగ్జిట్ గేట్వద్ద ఇబ్బందులు కలుగకుండా తప్పక పోలీసులు ఉండాలని,ఘాట్ ప్రాంతంలో మెడికల్ శిబిరాలతోపాటు అంబులెన్స్,మొబైల్ టాయిలెట్స్కూడ ఏర్పాటు చేయాలని,పిల్లలకు స్నాక్స్ ,వాటర్బాటిల్స్ను



అందించాలన్నారు. ఘాట్వద్ద,ఆడిటోరియంవద్ద వి.ఐ.పి.లకు ఇబ్బంది కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో టూరిజం జి.ఎం.సూర్యనారాయణ,డిప్యూటీ ఐ.ఓ.ఎస్. బషీరుద్దీన్,జిల్లా అధికారులు,ఆర్డీవో కె. రామకృష్ణ, తహసిల్దార్ దండు అహల్యతోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక రుగ్మతలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఎంతో అవసరం

## విశ్రాంత ఐపీఎస్ అధికారి పార్ధసారథి



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. మానసిక అనారోగ్యం సమస్యలు ఎదుర్కుంటున్న వారికి అవగాహన కల్పించడం ఎంతో అవసరమని విశ్రాంత ఐపీఎస్ అధికారి, మాజీ ఎలక్షన్ కమీషనర్ సి. పార్ధసారథి పేర్కొన్నారు. ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక చికిత్సాలయంలో ఐఎంహెచ్ హైదరాబాద్ అలుమినీ అసోసియేషన్ వారు సోమవారం డాక్టర్ పి.రఘురామిరెడ్డి ఎండోమెంట్ ఓరేషన్ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్‌ను ఓరేషన్ అవార్డుతో సత్కరించిన అనంతరం పార్ధసారథి మాట్లాడుతూ మానసిన అనారోగ్యంతో బాధపడుతున్న వారిలో 25 శాతం మంది మాత్రమే తమ సమస్యను వ్యక్త పరిచి చికిత్స చేయించుకోవడం లాంటి సందర్భాలు ఆందోళనలు కల్గిస్తున్నాయి. ఇలాంటి పరిస్థిలోంచి బయట పడాలంటే ప్రజల్లో అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్త పరిచారు. హాసుపత్రి సూపరింటెండెంట్ డా.అనిత మాట్లాడుతూ మానసికంగా బాధపడుతున్న వారి పట్ల కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు సానుకూలంగా ప్రవర్తించడంతో పాటు చికిత్స నిమిత్తం మంచి సలహాలు ఇవ్వాలని ప్రజలకు సూచిస్తు మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిలో చైతన్యం తీసుకరావడంలో మీడియా ప్రతినిధుల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. ఇందులో భాగంగా నేడు దేవులపల్లి అమర్‌ను రఘురామి రెడ్డి ఎండోమెంట్ ఓరేషన్ అవార్డుతో సత్కరించడం జరిగిందని అనిత తెలిపారు. ప్రెస్ అకాడమీ మాజీ చైర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ బిజీ షెడ్యూల్ కారణంగా ఒత్తిడిలకులోనై ఎక్కువ శాతం ప్రజలు పలు మానసిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారిని అసరాగా చేసుకొని సోషల్ మీడియా క్యాష్ చేసుకోవడం ఈ మధ్య కాలంలో ఎక్కువయ్యాయని పేర్కొంటు సోషల్ మిడియాలో వస్తున్న ఆరోగ్య చిట్కాలు నమ్మి సమస్యను జటిలం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అలుమినీ అసోసియోషన్ అధ్యక్షులు డా.పి.కిషన్, కార్యదర్శి ఎం.హృషికేశ్, కోశాధికారి డా.వై.శివ, ఎర్రగడ్డ మానసిక చికిత్సాలయం మాజీ సూపరింటెండెంట్ ఉమా శంకర్, డా.విశ్వసేన్, డా. అనూప్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఐవిఎఫ్ చికిత్సను అందుబాటులోకి తీసుకురావడానికి, ఉచితంగా అందజేయడానికి ముందుకు వచ్చిన మానవీయ కళ్యాణ ట్రస్ట్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మానవీయ కళ్యాణ ట్రస్ట్, హైదరాబాద్ ఆధారిత లాభాపేక్ష రహిత సంస్థ ఆనంద్ కుటుంబం పేరిట వృద్ధుల ఆశ్రమాన్ని ప్రారంభించింది. ఈ రోజు నగరంలో విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో దీనికి సంబంధించిన వివరాలను పంచుకుంటూ ట్రస్ట్ డైరెక్టర్ పద్మజా పాటిల్ మాట్లాడుతూ, ఇది సీనియర్ అసిస్టెడ్ లివింగ్ అని తెలిపారు. పిల్లలు విదేశాల్లో ఉండి వృద్ధ తల్లిదండ్రులను చూసుకోలేవి వారికి ఇక్కడ తగిన వసతులు కల్పిస్తారు. ఈ ఆనంద్ కుటుంబం కేంద్రం గుల్బర్గాలో ప్రారంభించింది. మానవీయ కళ్యాణ ట్రస్ట్‌లో నిరుపేదలకు ఉచితంగా సౌకర్యాలు కల్పిస్తామని ఆమె ప్రకటించారు. ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా కేంద్రాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి హుబ్లీలో కిమ్స్ సహకారంతో మొదటి కేంద్రం



రాబోతోంది. ఆనంద్ కుటుంబం కేవలం సీనియర్ లివింగ్ కమ్యూనిటీ మాత్రమే కాదు, ఇది మా నివాసితులకు ప్రతిష్టాత్మకంగా, గౌరవించబడే ఇల్లు అని ట్రస్టు ప్రతినిధి పాటిల్ తెలియజేశారు. ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ అనేది సంతానోత్పత్తి సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులకు సంతాన ప్రాప్తి కలిగించే ప్రక్రియ. సంతానోత్పత్తి సమస్యలు పెరుగు తున్న సందర్భాల దృష్ట్యా, పేద రోగులకు ఖరీదైన చికిత్సను ఉచిత ంగా అందించాలని ట్రస్ట్ యోచిస్తోందని తెలిపారు. సమాజం లోని కొన్ని సవాళ్లను పరిష్కరిం చడానికి మనం కలిసి నిలబడదాం అని ఆమె అన్నారు, ఈ వారాంతంలో మానవీయ కళ్యాణ ట్రస్ట్ బయాన్-ఎ-ఘాలిబ్, లెజెండరీ మీర్జా గాలిబ్‌కు సాంస్కృతిక నివాళి హైదరాబాద్‌లో నిర్వహి ంచింది. ఆ సందర్భంగా ఈ వివరాలను వెల్లడించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే లోతైన అభిరుచితో స్థాపించబడింది, క్లిష్టమైన సామాజిక అవసరాలను తీర్చడానికి అంకితం చేయబడింది. ట్రస్ట్ మూడు ప్రధాన రంగాలలో పనిచేస్తుంది: 1. సీనియర్ కేర్: సీనియర్ సిటిజన్ల కోసం కుటుంబానికి దూరంగా ఉన్న కుటుంబం అనుభవాన్ని అంది ంచడం, సాంగత్యం, గౌరవాన్ని పెంపొందించడం.2. హెల్త్ కేర్ అండ్ వెల్‌నెస్ భారతదేశం అంతటా అరుజీవారి టట్రస్‌లో ఆయుర్వేదం, ప్రకృతివైద్యం, ఆధ్యాత్మిక వెల్‌నెస్ ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం. 3. సరసమైన వంధ్యత్వ చికిత్స: ఫిబ్రవరి 2025లో హుబ్లీ లోని హాస్పిటల్లో ఉచిత కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు, తక్కువ సేవలందించే కుటుంబాలకు అందుబాటులో ఉన్న చికిత్సలను అందించడం. సీనియర్ కమ్యూనిటీ లివింగ్ అయిన ఆనంద్ కుటుంబం, సీనియర్లకు శక్తివంతమైన, సహాయక జీవన వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. గుల్బర్గాలో ఉన్న ఆనంద్ కుటుంబం, సీనియర్లకు వారి సెకండ్ ఇన్నింగ్స్ జీవితంలో సరైన ఇంటిని అందిస్తుంది. మరింత సమాచారం కోసం, దయ చేసి సంప్రదించండి: సోలస్ మీడియా, డి. రామచంద్రం, మొబైల్: 9848042020

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా అభివృద్ధి పనులు

## పట్నం మహేందర్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా అభివృ ఎద్ధి పనులు చేపడుతున్నామని, గతంలో ఎన్నడూ లేనివిధంగా బస్తీలు, కాలనీలలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృఎషి చేస్తున్నామని పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృఎద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ సాబేర్ అలితో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా భవ్యాస్ ఆనందం అపార్ట్మెంట్స్ నుండి హిల్ కౌంటీ వరకు మూడు బిట్ల రోడ్ డివైడర్స్, హిల్ కౌంటీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు రెండు బిట్ల డివైడర్స్,15,16,20 డివిజన్ల పరిధిలో జయదీపిక నుండి పూజిత ఎంక్లేవ్ వరకు కుడి, ఎడమ వైపు సీసీ రోడ్డు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వద్ద బీటీ రోడ్, అండర్ మున్సిపల్ ఫండ్స్ ప్రగతి



నగర్ మెయిన్ రోడ్ 2,3,4,5,6,22,23,24,25 డివిజన్ల సంబంధిత బీటీ రోడ్,2వ డివిజన్ పరిధిలో ప్రగతి నగర్ కమాన్ నుండి లోహిత అపార్ట్మెంట్ వయా శ్రీ కృఎష్ణ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి పలు అభివృఎద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా అవసరాలు అనుగుణంగా చేపట్టే పలు అభివృఎద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలి

## జీహెచ్ఎంసీ అధికార్లకు వులిపాటి రాజేశ్ కుమార్




చార్మినార్, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు దక్కేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికార్లను కాంగ్రెస్ పార్టీ నేత, బహదూర్ వురా నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారంనాడు జీహెచ్ఎంసీ ఫలక్నుమా సర్కిల్-10 డిప్యూటీ కమీషనర్ సి.అరుణ కుమారి, అసిస్టంట్ మునిసిపల్ కమీషనర్ వుష్పా ఠాకూర్ తో వులిపాటి రాజేశ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెల్ల రేషన్ కార్డుల ప్రక్రియ మొదలైన నేపథ్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డులు జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులని ఆయన కోరారు. బహదూర్పురా నియోజకవర్గంలో మొత్తంగా 1705 కుటుంబాలకు సంబంధించిన దరఖాస్తుల అందాయని వాటి వెరిఫికేషన్ పూర్తికావస్తోందని ఈ సందర్భంగా వులిపాటి రాజేశ్ కుమార్ తో అధికార్లు తెలిపారు. అర్హులైన వారి పేరు లేకపోతే ఈ నెల 24వ తేదీ వరకు తమ వార్డు ఆఫీసుల్లో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికార్ల వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ దరఖాస్తు ప్రక్రియ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అధికార్లను వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వులిపాటి రాజేశ్ కుమార్ తోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులూ మహమ్మద్ అబేద్ అలీ, అలీ షాన్ తదితరులు పాల్గొన్నారు.

### జీహెచ్ఎంసీ పార్కు స్థలం అన్యాక్రాంతంపై మేయర్ ఆగ్రహం

**మొదటి పేజి తరువాయి** :పార్కు స్థలాన్ని ఆక్రమించుకొని కూరగాయలు పండించుకుంటున్న నేపథ్యంలో వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే చేసి పార్కు స్థలంలో ఉన్న కాంపౌండ్ వాల్, పార్కులోని కూరగాయల మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, జీహెచ్ఎంసీ బోర్డును యథావిధిగా ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు.అన్యాక్రాంతమైన సుమారు 15 వేల కోట్ల రూపాయల విలువ గల భూమిని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాపాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని గాని, ఖాళీ స్థలాలను కబ్జా/ఆక్రమించినా ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. క్రిమినల్ కేసులు పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మేయర్ వెంట డిసి ప్రశాంతి, ఈఈ విజయ్ కుమార్, సహాయ వైద్య ఆరోగ్య అధికారి భార్గవ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి ఆర్జీలను వారంలోగా పరిష్కరించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పెండింగ్‌లోనున్న ప్రజావాణి ఆర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 1415 మంది తమ సమస్యల పరిష్కారంకోసం దరఖాస్తు చేసుకున్నారి. ఇట్టి ఆర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఈ. వెంకటచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, జిల్లా అధికారులు జి. ఆశన్న,ఆర్. రోహిణి,పవన్‌కుమార్, కోటాజీ,సుబ్రమణ్యం, ఇలియాస్ అహ్మద్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : మహిళా దక్షత సమితి విద్యా సంస్థలు, సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఆధ్వర్యంలో బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ 8వ బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళా దక్షత సమితి విద్యాసంస్థల క్యాంపస్, గంగారం, చందానగర్, హైదరాబాద్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఆర్ఎస్,రిటైర్డ్ ఆదాయపు పన్ను కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ రావు తదితరులు హాజరయ్యారు. గౌరవ అతిథులుగా హిందీ మిలాప్ మేనేజింగ్ ట్రస్టీ విప్మా వీర్, సింధు హాస్పిటల్స్ మెడికల్ ఇమేజింగ్ చీఫ్ డాక్టర్ జ్వాలా శ్రీకళ, సుభాష్ గోయెంకా, పారిశ్రామికవేత్త, దాత మహిళా దక్షత సమితి విద్యా సంస్థల ట్రస్టీ. ఈ సందర్భంగా మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ మాట్లాడుతూ,నర్సింగ్ విద్యార్థుల ప్రయాణంలో దీపం వెలిగించే కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయని,

### ఘనంగా నిర్వహించిన బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ 8వ బ్యాచ్



ఆరోగ్య సంరక్షణ నిపుణులుగా ముందుకు తీసుకువెళ్ళే జ్ఞానం, కరుణ, సేవ యొక్క వెలుగుకు ప్రతీక అన్నారు. 8వ బ్యాచ్ బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నప్పుడు వారి అంకితభావం కృషిని గౌరవించే సందర్భం కూడా ఇది. విద్యార్థుల పింక్ నర్సింగ్ యూనిఫామ్ లో తెల్లని ఏప్రాన్ లు ధరించి, తమ నర్సింగ్ వృత్తి పట్ల వారి చిత్తశుద్ధికి చిహ్నంగా ఎరుపు రంగు గులాబీని ధరించి, గౌరవ అతిథులు విప్మా వీర్, డాక్టర్ జ్వాలా శ్రీకళ, సుభాష్ గోయెంకా, డాక్టర్ సరోజ్ బజాజ్. వారి కొవ్వొత్తులకు జ్ఞానజ్యోతిని స్వీకరించి నైటింగేల్ ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ అనంతరం నర్సింగ్ వృత్తి పట్ల తమ కృతజ్ఞత, చిత్తశుద్ధిని తెలిపే పాటను విద్యార్థులు ఆలపించారు. బీసీఎల్ఎస్, మెంటల్ హెల్త్ డే ర్యాంకు హోల్డర్లు అతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకున్నారు.

## గౌడ్ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ , రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తన నివాసంలో గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర 2025 , క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ , ఇతర ప్రతినిధులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబాల నారాయణ గౌడ్ కల్లుగీత కార్మికుల సమస్యలపైన మంత్రికి వినతి పత్రం అందజేశారు . సమస్యలను పరిశీలించిన అనంతరం మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రి పరిశీలనకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ , కోశాధికారి పుంజల హరిచరణ్ గౌడ్, రాష్ట్ర మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు బింగి ఇందిరా గౌడ్ , బాబు గౌడ్, శ్రీహరి గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేరేడ్‌మెట్ డివిజన్ అధ్యక్షుడిగా ఆదిత్య నియామకం





మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : నేరేడ్ మెట్ 136 డివిజన్ బీజేపీ పార్టీ నూతన అధ్యక్షుడి గా ఆదిత్య నియమితులైనారు. సోమవారం డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, డివిజన్ సీనియర్ నాయకులు సమక్షంలో డిఫెన్స్ కాలనీలోని పార్టీ కార్యాలయం లో డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నేరేడ్‌మెట్ డివిజన్ అధ్యక్షుడి గా ఆదిత్య ఎన్నికైనట్టు కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ సంద ర్భంగా నేరేడ్‌మెట్ డివిజన్ నూతన అధ్యక్షు డు ఆదిత్యను, కార్పొరేటర్, డివిజన్ నాయ కులు శాలువాతో సన్మానించి హార్ధిక శు భా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య మాట్లాడుతూ..తనను నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షుడుగా ఎన్నుకోవడానికి సహకరించి, సంపూర్ణ మద్దతు తెలిపిన కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి దంపతులకు, బీజేపీ నాయకులకు, కార్యకర్త లకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజే శారు. తనపై పార్టీ శ్రేణులు ఉంచిన విశ్వాసా నికి అనుగుణంగా పని చేస్తానన్నారు. మీ అందరి సహకారంతో తనకు లభించిన ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.తన శక్తి వంచన లేకుండా బీజేపీ పార్టీ అభివృద్ధికి పని చేస్తా నని తెలిపారు. మీ అందరి సలహాలు, సూచనలతో ముందుకు వెళతానన్నారు. కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..రాబోయే రోజుల్లో నేరేడ్‌మెట్ డివిజన్ లో బీజేపీ మరింత బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, గోపు రమణారెడ్డి, ప్రసన్న, సత్యనారాయణ, పంకజ్ శ్రీనివాసన్,రాజిరెడ్డి, శ్యామ్,ఆకారం సాయి, ఆల్బర్ట్, రాధాకృష్ణ, సురేష్, గ్రీజ, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ శ్రవణ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని స్థానిక కార్పొ రేటర్ వి.శ్రవణ్ కుమార్ కోరారు. సోమవారం మల్కాజిగిరి ఉప కమిషనర్ జి.రాజు అధ్యక్షతన తన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడు తూ..సఫిల్ గూడ పార్క్ లోని పాడైపోయిన ఆట వస్తువు లకు వెంటనే మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకుని రావాలని కోరారు. హెచ్ ఎం డీఏ నిధులతో చేపట్టిన ఫుట్ పాత్ మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని, ప్రతి కాలనీ లేపుట్ లు ఉచితంగా ప్రజలకు అందుబాటులోకి తీసు కు రావాలన్నారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ చేస్తూ దోమల బెడద నివారణకు తగు చర్య లు తీసుకోవాలని ఆయన కోరారు. శానిటైజే షన్ నుండి 4 మెన్ కమిటీ వేసి నివేదిక ఆధా రంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాల న్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్ర మాలను వెంటనే ప్రారంభించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నందుయాదవ్, మురళీ గౌడ్, జోగు వెంకటేష్, రవి, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ 0.71 బిలియన్ల విస్తరణ ప్రకటించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ దాని కార్యకలాపాల విస్తరణ కోసం 0.71 బిలియన్ల అదనపు పెట్టుబడిని ప్రకటించింది. ఇది గతంలో ప్రకటించిన 1.3 బిలియన్ల విస్తరణకు కొనసాగింపుగా ఉంది. ఇటీవల 5 బిలియన్ల నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్లు విజయవంతంగా జారీ చేసిన అనంతరం ఈ విస్తరణ చర్య చేపట్టింది. కంపెనీ ఇప్పటికే 2.01 బిలియన్ల నిధులను సేకరించి, కార్యాచరణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించింది.స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ యాజమాన్యం పేర్కొంటూ, "ఈ పెట్టుబడి మా వ్యాపార అభివృద్ధి లక్ష్యాలకు మరింత బలాన్ని చేకూర్చుతుంది. మా మార్కెట్ స్థానం బలోపేతం చేయడంతో పాటు, దీర్ఘకాలిక విలువను సృష్టించడానికి మేము కట్టుబడి ఉన్నాం," అని తెలిపారు.ఇది కాకుండా, ఎన్.సి.డి. ల నుంచి వచ్చిన మిగిలిన ఆదాయాన్ని వ్యూహాత్మక కార్యక్రమాలకు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, మరియు బాధ్యతల తగ్గింపుకు వినియోగించనున్నట్లు కంపెనీ వెల్లడించింది.

## అభిలాష సేవలకు అభినందన...!!




ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ : అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని, సంస్థ ప్రయత్నానికి ప్రజల నుంచి ప్రోత్సాహం, సహకారం చాలా అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ పంచమ వార్షికోత్సవం, సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని

రవీంద్ర భారతి ప్రధాన రంగ వేదికపై వేర్వేరు రంగాల్లో సేవలందిస్తూన్న వ్యక్తులను అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఎంపిక చేసి వారికి సావిత్రిబాయి జ్యోతిరావు పూలే ఐకాన్ అవార్డులతో సత్కరించుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ వి. శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పేద ప్రజలకు అండగా ఉంటూ తన నిస్వార్థ సేవలు అందిస్తుండడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి సేవాతత్పరులకు సమాజం తగిన తోడ్పాటు అందివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మకు స్థానికులు, స్థానికేతరులు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి తోడ్పాటు అందివ్వడం ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి, జ్యోతిరావు పూలే, ఫాతిమా షేక్ మహిళల విద్య కోసం చేసిన పోరాటాలలో ఈ సందర్భంగా వారు గుర్తుకు చేసుకున్నారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవా రంగాలతో పాటు 64 కళల్లో నిష్ణాతులైన వారిని గౌరవంగా సన్మానించి సత్కరించుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. దైవజ్ఞ శర్మ, డాక్టర్ రఘు అరక పూడి, న్యాయవాది జి రవి ప్రకాష్, సినిమా, టీవీ కళాకారుని జ్యోతి స్వరూప్, మా అసోసియేషన్ ఈసి సభ్యులు మాణిక్ రావు, లీగల్ అడ్వైజర్ జ్యోతి, సినీ దర్శకులు గుర్రపు విజయ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారిణి సాజిదా సికిందర్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాత రజని లీజు వ్యవహరించారు. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్న వారిలో ప్రముఖ తంత్ర జ్యోతిష్యులు చింతా రుక్మంగాధరరావుకు జ్యోతిష్య సామ్రాట్ బిరుదు ప్రధాన జరిగింది. అలాగే వివిధ సేవ, కళా రంగాలకు చెందిన ఖాదర్ బాష షేక్, వై. షామీర్ సాహెబ్, న్యాయవాదులు జి. రవి ప్రకాష్, మల్లికార్జున్, ఖుద్దూస్, అంబళ్ళ కుమారస్వామి, నలువాల రాము, డాక్టర్ సోము ఉమాపతి, మెట్టు అంజమ్మ, మరో 60 మందికి పురస్కారాలు ప్రధానం చేశారు.

# మాజీ మంత్రి హరీష్ రావును ఆహ్వానించిన అమీనుద్దీన్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత అమీను ద్దీన్ సోమవారం మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్ట్ డ్ ఎంపీ రాగిడి లక్ష్మా రెడ్డి సహాయంతో, హరీశ్ రావు ను కలిసిన అమీనుద్దీన్ ఈ నెల 25 వ తేదిన సికింద్రాబా ద్ జింఖానా గ్రౌండ్స్ సమీపంలోని లీ-పాలీస్ రాయల్ లో జరగబోయే తన సోదరుడు వసీముద్దీన్ (బాబర్) 'వలీమా సెర్మనీ'కి హజరు కావాలని పత్రిక అందచేసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేట ర్ ఏకే మురుగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు బద్దం పరుశురాంరెడ్డి,భాగ్యానంద్ రావు, జేపీసీ వెంకన్న,గౌలీకర్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**CHANGE OF NAME**

I, Mamidi Mahipal, S/o ananthia ,R/o-Hno:1-10 Urella village , Chevalla mandalam, Rangareddy district , Telangana . I Have changed my name from Mangali Mahipal to Mamidi Mahipal. for All Purposes.

# బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ నవీకరణ తక్షణమే చేపట్టాలి

- ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఏ) జోక్యం చేసుకొని బ్యాంకుల విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
- జనవరి 21-23 తేదీలలో హైదరాబాద్ లో అఖిల భారత బ్యాంకు రిటైరెస్ ఫెడరేషన్ కేంద్ర కారవర్గ సమావేశాలు
- అఖిల భారత బ్యాంకు రిటైరెస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఎస్.ఏం. దేశ్ పాండే, ప్రధాన కార్యదర్శి ఎస్.సి. జైన్‌లు వెల్లడి




సోమాజిగూడ/మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బ్యాంకు ఉద్యోగుల పెన్షన్ ను తక్షణమే నవీకరణ చేపట్టాలని అఖిల భారత బ్యాంకు రిటైరెస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఎస్.ఏం. దేశ్ పాండే, ప్రధాన కార్యదర్శి ఎస్.సి. జైన్ లు డిమాండ్ చేసారు. హైదరాబాద్, సోమాజిగూడ, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం అనంతరం దేశాభివృాఎద్ధి, ఆర్థిక వృాఎద్ధి మరియు విస్తరణలో బ్యాంకింగ్ రంగంలోని ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, దేశాభివృాఎద్ధిలో భాగస్వాములైన బ్యాంకుల విశ్రాంత ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం, ఐబిఏ వివక్ష చూపడం దుర్మార్గమన్నారు. గత 29 సంవతరాలుగా పదవీ విరమణ చేసిన బ్యాంకు ఉద్యోగులకు బేసిక్ పెన్షన్ లో ఎటువంటి పెరుగుదల లేక జీవితపు చరమాంకంలో అరకొర పెన్షన్ తో ఆర్థికంగా సామాజికంగా అనేక ఇబందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. పెన్షన్ నవీకరణ తోపాటు బేసిక్ పెన్షన్ గణనకై సెల్ అలెవెన్సు కలపాలని, రిటైరీల ఆరోగ్య భీమా ప్రీమియం బాంకులే భరించాలని, 12వ వేతన సవరణ లో ప్రకటించిన విధంగా ఎక్స్-గ్రేషియా చెల్లింవు సమీక్షించి పెంచాలని, ప్రైవేట్ బ్యాంకు పెన్షనర్లకు కూడా ఎక్స్-గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేసారు. ఐబిఏ తన మొండి వైఖరి విడి బ్యాంకు రిటైరెస్ ఫెడరేషన్ నేతలకు నేరుగా చేర్చలకు ఆహ్వానించి బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేసారు 40 ప్రభుత్వరంగ, ప్రైవేట్, సహకార, గ్రామీణ మరియు విదేశీ బాంకుల రిటైరీల అసోసియేషన్ల ప్రాతినిధంతో ఆల్ ఇండియా బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ఏకైక అతి పెద్ద బ్యాంకు రిటైరీల సంఘం అని, దేశవ్యాప్తంగా మూడు లక్షలకు పైగా సభ్యత్వంఉందని, మూడు దశాబ్దాలకు పైగా బ్యాంకు రిటైరెస్ పెన్షన్, ఆరోగ్యభీమా ఇతర సంక్షేమ సౌకరాలకై నిరంతరం పోరాటం చేస్తుందని వారు తెలిపారు. బ్యాంకు రిటైరీల డిమాండ్ల పరిషాధానికై జనవరి 21-23 తేదీలలో హైదరాబాద్ లక్డికా పుల్, హోటల్ అశోక లో అఖిల భారత బ్యాంకు రిటైరెస్ ఫెడరేషన్ కేంద్ర కారవర్గ సమావేశాలు తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ఆతిథ్యంలో జరుగుతాయని, దేశంలోని అన్నిరాష్ట్రాలనుండి 170 ప్రతినిధులు హాజరవుతారని, మూడురోజులపాటు జరిగే ఈ సమావేశాలలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శులు మిత్ర వశు, విశ్వనాథ నాయక్. ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మణ్ రావు, ఏంయెన్. రావు, కార్యనిర్వాహక కార్యదర్శి కృాఎష్ణ మూర్తి. వి. వారణాసి, తెలంగాణ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

# 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వరరావు చేతుల మీదుగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం నేతా శ్రీనివాస్, అనూష పర్యవేక్షణలో రాంనగర్, మేడిబావి బస్తీ స్లమ్ ఏరియాలో ఉన్న పేద కుటుంబాలకు రూ 6,000 ల ఖరీదు చేసే 20 షోలాపూర్ దుప్ప ట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు మాట్లాడుతూ.. తాండ్రపాడుకు చెందిన పశుల ప్రమీలమ్మ అందచేసిన రూ 6,000 ల వ్యయంతో 20 షోలాపూర్ దుప్పట్లను పంపిణి చేసినట్లు చెప్పారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరిం చిన దాత పశుల ప్రమీలమ్మకు ఆయన ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలియజేశారు. సురభి వారధి ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన స్వంత డబ్బుతో పాటుగా పలువురు దాతలు ఆర్థిక సహాయం అందచేస్తుంటారని చెప్పారు. తమ సంస్థకు దాతలు అందించే ఆర్థిక సహాయం ఎందరో పేదల కు ఉపయోగ పడుతుందన్నా రు. అనాథ పిల్లలకి, వృాఎధాశ్రమాలకి, మానసిక శారీరక దివ్యాం గులకు, నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఏదో ఒక



ప్రాంతంలో వారి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలి పారు. సహృా ఎదయులైన దాతలు, స్నేహితులు, బంధువులు ముందుకువచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం తమకు ఆర్థిక సహాయం చేయాలని డాక్టర్ ఎంబీఆర్ కామే శ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి సునీత తదితరులు పాల్గొన్నారు

# దుండిగల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యం

**పురపాలక ఛైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ**



దుందిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని పురపాలక ఛైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక ఛైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అద్యక్షతన కౌన్సిల్ యొక్క చివరి సాధారణ సర్వసభ్య సమావేశంను కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుందిగల్ మున్సిపల్ అభివృాఎద్ధికి శక్తివంచన లేకుండా కృాఎషి చేశామన్నారు. దుందిగల్




మునిసిపల్ ప్రాంతాన్ని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు, ఏమ్మెల్యే కేపీ వివేకానంద, కౌన్సిల్ సభ్యుల సహకారంతో ఎంతో అభివృాఎద్ధి చేశామని మరింత అభివృాఎద్ధి చెయ్యాల్సి ఉందన్నారు. మున్సిపల్ అభివృాఎద్ధిలో శక్తివంతన లేకుండా కృాఎషి చేశామని మరోసారి ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా ముందుకు సాగుతామన్నారు. అనంతరం సభ్యులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ పద్మారావు, ఎమార్వో మతీన్, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, బొంగునూరి రమాదేవి, రాము గౌడ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, బొంగునూరి నవిత సీనివాస్ రెడ్డి, శివానురి నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, బెంబడి వనితా బుచ్చిరెడ్డి, మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి ముదిరాజ్, కొర్ర శంకర్ నాయక్, జోస్ఫిన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ. సురేందర్ నాయక్, మేనేజర్, ఆర్.వో. ప్రభాకర్, మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**శ్రీనివాస్ ముదిరాజ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ చెంది శ్రీనివాస్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం 129 సూరారం డివిజన్ పరిధిలోని ప్రజా పాలన సమావేశాలలో డబుల్ బెడ్ రూమ్, రేషన్ కార్డ్, పెన్షన్ల కోసం సమర్పించిన దరఖాస్తులను, వార్డు కార్యాలయాలలో తీసుకొని ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ చెంది శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ శాఖ వారు సర్వే నిర్వహించిన సందర్భంలో కొంతమంది ఊర్లోకి వెళ్లడం లేక ఇతర కారణాలవల్ల కొంతమంది పేర్లు ఆన్లైన్లో నమోదు చేయడం జరగలేదని, అటువంటి వారికి వార్డు కార్యాలయాలలో దరఖాస్తులు తీసుకొని మళ్లీ ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్తి రఘుపతి, రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి సంగీత, పాత్ర రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కోఆర్డినేటర్, ఎం.కృాఎష్ణమూర్తి జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి దయాసాగర్ గుప్తా, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు గణేష్ పాత్ర, డివిజన్ బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన చివరి సర్వసభ్య సమావేశం



కొంపల్లి మేజర్ న్యూస్ : పురపాలక సంగం దుండిగల్, మున్సిపాలిటీ కార్యాలయం నందు సోమవారం చివరి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పీసరి బాలమణి కృాఎష్ణారెడ్డిని చైర్పర్సన్ సుంకరి కృాఎష్ణవేణి కృాఎష్ణ వైస్ చైర్మన్ పద్మరావు చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కృాఎష్ణవేణి కృాఎష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అవసరాలపై అవగాహన ఉండాలని, ఆ సమస్యల పరిష్కారానికి కృాఎషి ఎల్లవేళలా కృాఎషి చేయాలన్నారు. అనంతరం బీజేపీ నాయకులు పీసరి కృాఎష్ణారెడ్డి మాట్లాడుతూ రాజకీయం అంటే అది నాయకునికి కేవలం పదవి అలంకరణ కోసం మాత్రమే కాదు, ఆస్తులు సంపాదించుకోవడం కోసం కాదు, దేశ సంస్కృాఎతి, సమాజం పట్ల భక్తి భావన ఉండాలన్నారు. ప్రతి నిత్యం ప్రజలలో ఉండాలి కానీ, వారికి సమస్యలు వచ్చినప్పుడు ఇంటి చుట్టూ తిప్పించుకోవడం తప్పించుకోవడం సరికాదన్నారు. తాను ఎల్లవేళలా ప్రజా సేవకు అంకితం అని తెలిపారు.

# సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

**కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం ఆమె, బీజేపీ నాయకులతో కలిసి సుధానగర్ లో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఈ కాలనీలో నూత నంగా చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో మౌలాలి డివిజన్ అధ్యక్షుడుశివగౌడ్, మాజీ అధ్యక్షు డు అనిపెద్ది సాయిబాబు, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సునీల్, సుధీర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ క్రీడా పోటీలు ప్రారంభం

## పోటీలను ప్రారంభించిన రాచకొండ సిపి సుధీర్ బాబు





హయత్ నగర్, మేనేజర్ న్యూస్: రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరవ వార్షిక క్రీడా పోటీలను సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో, కట్టి అన్నారం క్రికెట్ గ్రౌండ్లో సోమవారం పచ్చ సిపి సుధీర్ బాబు ప్రారంభించారు. అనంతరం పావురాలను ఆకాశంలోకి వదిలారు. మహిళా పోలీసులు తమ నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం తో పాటు శారీరకద్రత్వం కూడా ఉంటుందని తెలిపారు. ప్రతిభ కనబరిచిన వారికి స్టేట్ లెవెల్ లో క్రీడల్లో పాల్గొనడానికి అవకాశం ఉంటుందని, ఈ గేమ్స్ మూడు రోజుల పాటు సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

## చందానగర్ యూజీడీ పనులకు శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్న కార్పొరేటర్లు

చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్నందించే దిశగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ కెఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీలలో రూ.1 కోటి 35 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, రాగం నాగేందర్ యాదవ్, జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు వునరావృా ఎతమవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ఇంజనీర్లతో చర్చించి నూతన యూజీడీ లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ సుబ్రమణ్యం, నాయకులు, కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బర్లకుంట చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





కొండాపూర్,మేజర్ న్యూస్ : సర్వాంగ సుందరంగా బర్లకుంట చెరువును తీర్చిదిద్దుతామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని బర్ల కుంట చెరువు సుందరీకరణ, అభివృఎద్ధి నిర్మాణం పనులను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ బర్ల కుంట చెరువుకు త్వరలోనే మహర్దశ కలుగుతుందని అన్నారు. చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

## ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృఎద్ధి కోసం నిరంతరం కృఎషి చేస్తున్నామని, అభివృఎద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని భవ్యాస్ అపార్టుమెంట్ దగ్గర నిజాంపేట మెయిన్ రోడ్డు డివైడర్ పలు అభివృఎద్ధి పనులను ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ



అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మా ఇంటి స్థలం మాకు ఇప్పించండి

## వృద్ధ దంపతుల ఆవేదన



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కొంత కాలం బస్తీలో లేకపోవడంతో మా ఇంటి స్థలంలో నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని మా ఇంటి స్థలాన్ని మాకు ఇప్పించాలని డివిజన్ పరిధిలోని మహాత్మానగర్‌కు చెందిన బి.లక్ష్మి , బిచ్చయ్య దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధితలు మాట్లాడుతూ 45 యేండ్లుగా కూలి పని చేస్తు జీవిస్తున్న నా పేదరికాన్ని గుర్తుంచిన ఆ నాటి ప్రభుత్వం 1996 సంవత్సరంలో మహాత్మానగర్‌లో 50 గజాల స్థలం కేటాయిస్తు బి.లక్ష్మి పేరుపై డి పట్టా మంజూరు చేసింది. ఈ స్థలంలో గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్న క్రమంలో మహబూబ్‌నగర్‌లో ఉంటున్న అమ్మగారి ఆరోగ్యం క్షీణించడంతో నా భర్త బిచ్చయ్యతో కలిసి అక్కడికి వెళ్లాం. కొద్ది రోజులలోనే తల్లి మరణించడంతో మేమిద్దరం మహ్మబూబ్‌నగర్‌లోనే కొంత కాలం ఉండి మహాత్మానగర్‌లోని తమ ఇంటికి తిరిగి వచే సరికి మా స్థలంలో ఇతరులు ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్న విషయం గ్రహించి వారిని ప్రశ్నించడంతో మేము కొనుకున్నామని దౌరజ్యం చేస్తు అలివేలు, కుర్మయ్య అను దంపతులు దర్భాషలాడారు. స్థానిక నాయకుల దృషికి మా సమస్యను తీసుకవెళ్ళినా ఎటాంటి ఫలితం లేకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో పాటు కలెక్టర్‌కు అలాగే తహసిల్దార్‌ను కలిసి మా సమస్యకు పరిష్కారం కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని లక్ష్మి తెలిపారు. స్థలం ఇప్పించి మాకు న్యాయం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు, నాయకులకు దంపతులు విజ్ఞప్తి చేశారు.

# పథకాల సర్వేలో మేమే టాప్

## జీహెచ్ఎంసీ సౌత్ జోన్ కమిషనర్ వెంకన్న



చార్మినార్, మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్ల పథకంతోపాటు రేషన్ కార్డుల సర్వేలో సౌత్ జోన్ టాప్ లో నిలిచిందని జీహెచ్ఎంసీ సౌత్ జోన్ కమిషనర్ వెంకన్న తెలిపారు. నిరంతరం తమ సిబ్బంది కృఎషివల్లే ఇది సాధ్యమైందని ఆయన వెల్లడించారు. సర్వే విషయంలో నిరంతరం తమ సిబ్బందితో చేస్తున్న పర్యవేక్షణ ఎంతో సత్ఫలితాలను అందించిందని తెలిపారు. సోమవారంనాడు తనను కలిసిన మీడియా ప్రతినిధులతో జీహెచ్ఎంసీ సౌత్ జోన్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ...పథకాల సర్వేను పారదర్శకంగా కొనసాగించామని ఆయన వెల్లడించారు. తమ సౌత్ జోన్ పరిధిలోని ఆరు సర్కిల్స్ లో ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డుల లబ్ధిదారులకు సంబంధించిన సర్వే ఎంతో సమర్థవంతంగా కొనసాగుతోందన్నారు. తమ పరిధిలోని ఆరు సర్కిళ్లలో సంతోష్ నగర్ లో అత్యధిక శాతంలో సర్వే సమర్థవంతంగా సాగిందని వెల్లడించారు. తక్కువ స్థాయిలో అయితే ఫలక్ నూమా సర్కిల్ లో కొనసాగిందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం చార్మినార్ సర్కిల్ లో మొత్తంగా 2లక్షల 12వేల 196 దరఖాస్తులు రాగా వాటిలో 1 లక్ష 33వేల 878 దరఖాస్తుల సర్వే పూర్తయిందని ఇది 63.09శాతం అని ఆయన వెల్లడించారు. రేషన్ కార్డుల సంబంధించి చార్మినార్ సర్కిల్ లో మొత్తంగా 21వేల257 దరఖాస్తులు రాగా వాటిలో 17వేల 965 దరఖాస్తులు సర్వే పూర్తయిందని ఇది 84.59శాతంగా అత్యధికంగా చేశామని కమిషనర్ వెంకన్న తెలిపారు. ఈ సర్వే కోసం దాదావు 410కి పైగా టీంలు పనిచేశాయని ఆయన వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సర్వే ఇప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల మళ్లీ దరఖాస్తుల కోసం ప్రభుత్వం నిర్ణయించిన తేదీల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన చోట స్వీకరిస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా ప్రక్రియ సాగుతోందన్నారు. ఈ దరఖాస్తుల వెరిఫికేషన్ సర్వేను ప్రభుత్వ ఆదేశాలనుసారం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామన్నారు. క్షేత్ర స్థాయి తమ సిబ్బంది దరఖాస్తు చేసిన ప్రతి ఒక లబ్ధిదారుడిని కలిసి పూర్తి వివరాలు సేకరించి పాదర్శకంగా సర్వే కొనసాగేలా తాము పర్యవేక్షిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వంద శాతం సర్వేను సమర్థవంతంగా ప్రకటిత సమయంలోపే పూర్తి చేస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

## నేటినుంచి తాళ్ళగడ్డ కబడ్డీ స్టేడియంలో శ్రీమడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు-సీమల ఆశోక్ పహిల్వాన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరజక కులస్థుల కుల గురువు అయిన శ్రీ మడేల రాజస్వామి పేరిట ఈనెల 21వ తేదినుంచి 23వ తేదివరకు మడేల రాజస్వామి రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను కార్వాన్ తాళ్ళగ డ్డలోని రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు సీమల ఆశోక్ పహిల్వాన్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం కబడ్డీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆశోక్ పహిల్వాన్ మాట్లాడుతూ కార్వాన్ నియోజకవర్గంలో కుస్తీ ఆటగాళ్లను మరింత ప్రోత్సహించేందుకే రెజ్లింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. సోమవారం రోజున కుస్తీ పోటీల్లో పాల్గొనే ఆటగాళ్ళ పేర్లను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీమడేల రాజస్వామి గొప్ప శివ భక్తుడని,ఆయనకు ఎంతో భక్తి ఉందని, ఆయన గురువు బసవేశ్వరుడని ఆయన చెప్పారు. ఆనాడు ఏల్లమ్మ అమ్మవారి బట్టలు ఉతికి బట్టల మూట కట్టుకుని వెళ్ళుతుండగా, ఓ వ్యక్తి అనుకోకుండా ఆ మార్గంలో బట్టలమూటమీద చేయ్యి పెట్టడంతో, ఒక్కసారిగా శ్రీమడేల రాజస్వామి ఉగ్రరూపం దాల్చి, అతని తల నరికివేశాడని, ఏనుగునుసైతం తమ కుల గురువు ధాటికి తట్టుకోలేక చనిపోయిందని,ఈవిషయం రాజు గారికి ప్రజలు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అందుకు రాజు వెంటనే మడేల రాజస్వామి గురువు అయిన బసవేశ్వరుడికి పిలిచి,అతని శిష్యుడి ఆరాచకాల గురించి, ఫిర్యాదు చేయడం జరిగిందని, మీ శిష్యుడివద్ద అంత గొప్ప మహిమ ఉంటే, చనిపోయిన వ్యక్తి,ఏనుగులను తిరిగి బతికించమని రాజు విన్నవించడం జరుగుతుందన్నారు. అందుకు గురువు ఆజ్ఞ మేరకు మడేల రాజస్వామి వెంటనే తనవద్దనుంచి విభూదిని వాటిమీద చల్లడంతో, ఒక్కసారిగా చనిపోయిన మనిషి, ఏనుగు తిరిగి బతకడంతో, ఒక్కసారిగా రాజు,ప్రజలుసైతం మడేల రాజస్వామిలోనున్న భక్తికి మెచ్చుకుంటారని ఆయన తెలిపారు. రెజ్లింగ్ క్రీడలో నిజాం సర్కార్ పాలనలో సీమల మైసయ్య సాలర్‌జంగ్ మ్యూజియంలో నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటిచెప్పారని ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యాదయ్య, ఆ తర్వాత సీమల జ్ఞానేశ్వర్,సీమల ఆశోక్‌లుకూడా కుస్తీ పోటీల్లో పాల్గొని పలు గోల్డ్ మెడల్స్‌ను సాధించారని ఆయన తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించే కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు ఎంతో యువకులు ఉత్సాహంగా మందుకు వచ్చారని,తమ ముఖ్య ఉద్దేశ్యం కార్వాన్ నియోజకవర్గంలో చాలా మంది యువకులు రెజ్లింగ్‌లో ఎంతో ప్రతిభ ఉన్నందున,వారిని మరింత ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ్ముడు ఏ.కొండల్‌రెడ్డి,సి.వెంకటేష్ పహిల్వాన్,సి, నర్సింగ్ పహిల్వాన్,సదా పహిల్వాన్,సీమల జ్ఞానేశ్వర్ పహిల్వాన్,కట్టా లింగం పహిల్వాన్,లేబర్ యూనియన్ నేత సీమల శంకర్ తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ కుస్తీ పోటీలను తిలకించేందుకు వచ్చే రెజ్లింగ్ క్రీడాకారులకు కబడ్డీ స్టేడియంలో తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆశోక్ పహిల్వాన్ తెలిపారు.

## డాక్టర్ శశిధర్, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ వెంకటేశ్వర్లు క్యాలెండర్ ఆవిష్కరణ



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ 2025ను కాలేజ్ ప్రిన్సిపల్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఆనంద%శీ%, దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి నాయుడు, యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్, సెక్రెటరీ డాక్టర్ బి నరసింహ, ట్రెజరర్ శ్రీ. %ణ%.మక్క, లేడీ సెక్రటరీ డాక్టర్ వెంకటలక్ష్మి, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యాదగిరి, డాక్టర్ గంగాధర్, రమాదేవి, డాక్టర్ యాదగిరి, పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో గ్రామ సభలు ఏర్పాటు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మక అమలు చేయనున్న రైతు భరోసా పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయనున్నామని హయత్ నగర్ తాసిల్దార్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఈనెల 21వ తేదీ నుంచి 22 వరకు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఎస్.కె.డినగర్ శ్రీ లక్ష్మీ నరసింహ్మా స్వామి దేవాలయంలో ఆలరించిన ప్రవచనా సప్తాహం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ దేవరాయ నగర్‌లో ఉన్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో వనస్థలిపురం భక్త సమాజం, తిరుమల తిరుపతి దేవస్థానం హింధూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త సారధ్యంలో ప్రవచన సప్తాహ మహోత్సవం ప్రారంభమయింది. సప్తాహ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పినాకపాణి శర్మ ప్రవచనంతో ప్రారంభమైన కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ సోమారెడ్డి, కార్యదర్శి జానకి రామారావు, జాయింట్ సెక్రటరీ రఘురాం లు హాజరై భక్తుల సమక్షంలో ప్రవచన కర్తను సన్మానించి తమ దేవాలయ ప్రాంగణంలో ప్రవచన కార్యక్రమం ప్రారంభించడం సంతోషదాయకమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని కొనసాగించాలని నిర్వాహకులను కోరారు. మురళి సహాయ సహకారాలతో ప్రవచన సప్తాహం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున ధర్మాచార్య సుగ్గున శ్రీ రాములు ప్రవచన కర్తలతో సమన్వయం చేసి కార్యక్రమం ఏడు రోజులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రవచనా సప్తాహ కార్యక్రమాలలో భక్తులు, కాలనీల వాసులు పాల్గొని జయప్రదం చేయాలని దేవాలయం తరపున కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## వాటర్ ట్యాంక్, క్రీడాపరికరాల అందజేత



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ లో ఉన్న ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 లీటర్ల సింటెక్స్ వాటర్ ట్యాంక్, క్యారం బోర్డ్, క్రికెట్ బ్యాట్, స్పోర్ట్స్ పరికరాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ నిర్వాహకులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన ఉదయ్ ఫౌండేషన్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా రెడ్డి, ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కిరణ్,శ్రీకాంత్,నరేందర్ మరయు బిజెపి నాయకులు శంకరయ్య,మునగాల హరీష్ రెడ్డి,నాంపల్లి రామేశ్వర్,యంజాల్ జగన్ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డా॥ రాజాగారి ఆపాత మధురం (రెండవ సంపుటి) పుస్తకావిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: డా॥ రాజాగారి ఆపాత మధురం రెండవ సంపుటిని భవనం శ్రీనివాసరెడ్డి ఆడిటోరియం 8వ అంతస్తు, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట, హైదరాబాద్‌లో 21వ తేదీ మంగళవారం ఉదయం 9.31ని॥లకు డా॥ గురవారెడ్డి సభాధ్యక్షతన శాంతాబయోటిక్ వ్యవస్థాపకులు డా॥ వరప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. జె. మధుసూదన శర్మ కృతి స్వీకర్త, విశిష్ట అతిథులు ప్రముఖ సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి, ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్, ఆత్మీయ అతిథి డా॥ మృణాళిని ప్రముఖ రచయిత్రి, జొన్నలగడ్డ శ్రేష్ఠ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానంతో కార్యక్రమం జరగనుంది.

## చెత్త రహిత డివిజన్‌గా బిఎన్‌రెడ్డినగర్
### కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే పేరుకుపోయి ఇబ్బందికరంగా ఉందని సమాచారం తెలుసుకున్న బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు సోమవారం కాలనీలలో పర్యటించారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, చెత్తచెదారాల మూలంగా ఉత్పన్నమయ్యే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమదం ఉందని క్రమం తప్పకుండా చెత్తను శుభ్రం చేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎమ్‌సి సానిటేషన్ సూపర్‌వైజర్ అజీమ్ ఉద్దిన్, జవాన్ యాదయ్య, ఎఎఫ్ఎ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ రాగుల
### కాలనీలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మదు యాష్కి గౌడ్ తో కలిసి వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన మంత్రి అధికారులతో చెప్పి తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## జిహెచ్ఎమ్‌సి స్ట్రీట్ లైట్ కార్మికుల జీతాలు పెంచండి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃజిహెచ్ఎమ్‌సి స్ట్రీట్ లైట్ విభాగంకు చెందిన ఎలక్ట్రీషిన్లకు జీవణ ప్రమాణాలకు తగినట్లుగా జీతాలు పెంచాలని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ ఫేస్ -1 అధ్యక్షులు, సీనియర్ సిటజన్స్ ఫోరం నాయకులు చీమర్ల కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తమ జీవన ప్రమాణాలకు తగినట్లుగా తమ జీతాలు పెంచాలని ప్రశాంత వాతావరణంలో దర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్మికుల ఆవేదనను ప్రభుత్వ ఉన్నతాధికారులు పట్టించుకోవాలన్నారు. తమ కష్టానికి తగినట్లుగా వేతనాలు పెంచాలని ధర్నా చేస్తున్నా కూడా ఏ ఒక్క అధికారి ఎవరికి పట్టనట్లుగా వ్యవహరించడం పట్ల చీమర్ల విచారం వ్యక్తం చేశారు. కార్మికుల చేస్తున్న నిరసన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన వేతనాలు ఇచ్చి వారితో సరైన పని చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు సహృద్భావంతో ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చాలీ చాలనీ జీతాలతో కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న జిహెచ్ఎమ్‌సి స్ట్రీట్ లైట్ కార్మికుల జీతాలు పెంచకుండా ఇన్నిరోజులుగా వారిని మానసికంగా హింసించడం ఏ మాత్రం తగిన విషయం కాదని, జిహెచ్ఎమ్‌సి సప్లై అన్నా నీకు నీ సేవలకు సలాం అన్న అంటు చాలా గొప్పగా మాట్లాడే పెద్దలు కార్మికులు కడుపు మాడ్డుకొని పని చేయాలంటే ఏ విధంగా తగునో ఆలోచించి ఉన్నతాధికారులు ఈ విషయాన్ని కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి కాంట్రాక్టర్‌తో మాట్లాడి జీతాలు పెంచే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా చీమర్ల కృష్ణారెడ్డి ఉన్నతాధికారులను కోరారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**• జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి • జిహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 163 ఆర్జీలు**





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణికి ప్రజల నుండి వచ్చిన విన్నపాలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ లోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి కమీషనర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ఆయా విభాగాల అధికారులు శ్రద్ధ తీసుకోవాలని, సమస్య పరిష్కారం అనంతరం సంబంధిత అర్జీదారునికి తెలియజేయాలని తెలిపారు. ఒకే సమస్య పై అర్జీదారులు పదే పదే ప్రజావాణికి తిరగకుండా పరిష్కరించాలని, పరిష్కారం కానట్లైతే అందుకు గల కారణాలు తెలియజేయాలన్నారు.డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3 విన్నపాలు రాగా,సత్వర పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 55 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 30, ట్యాక్స్ విభాగానికి 5, ఎఫ్.ఏ విభాగానికి 4, యు.బి.డి 3, ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్), శానిటేషన్, హెల్త్, వెటర్నరీ, ఎస్టేట్స్ విభాగాలకు రెండు ఫిర్యాదుల చొప్పున రాగా, ల్యాండ్ అక్విజిషన్, విజిలెన్స్, అడ్మిన్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 108 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 47, సికింద్రాబాద్ జోన్ లో 24, శేరిలింగంపల్లి జోన్ లో 14, చార్మినార్ జోన్ లో 9, ఎల్బీనగర్ జోన్ లో 6, ఖైరతాబాద్ జోన్ లో 8 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, వేణుగోపాల్ రెడ్డి, విజిలెన్స్ ఏ.ఎస్.పి శ్రీనివాస్, అడిషనల్ సి.సి.పి గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, సి.ఇ కోటేశ్వరరావు, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, డిప్యూటీ సి.ఇ.ఓ పనస రెడ్డి, రెవెన్యూ జె.సి మహేష్ కులకర్ణి, ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పథకాల సర్వే

## డిప్యూటీ కమిషనర్ సి.అరుణా కుమారి



చార్మినార్, మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్ల పథకంతోపాటు రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ సర్వేను పాదర్శకంగా నిర్వహిస్తున్నామని జీహెచ్ఎంసీ ఫలక్ నూమా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సి. అరుణా కుమారి వెల్లడించారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలోవు ఈ సర్వేను వందశాతం పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టామని ఆమె వెల్లడించారు. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులు ఇచ్చిన ఫోన్ నెంబర్ వివరాలు ఇతర వివరాలలో చిన్న చిన్న తప్పులు దొర్లయని ఆమె వెల్లడించారు. దరఖాస్తు చేసే సమయంలో కొంతమంది లబ్ధిదారులు ఇలాంటి చిన్న చిన్న తప్పులు చేశారని డిప్యూటీ కమిషనర్ అరుణా కుమారి తెలిపారు. ఈ కారణం చేత కూడా సర్వే అనుకొన్నమేర పూర్తికాలేదని, దరఖాస్తుల వెరిఫికేషన్ విషయంలో తమవైపు నుంచి ఎక్కడా కూడా ప్రయత్నలోపం లేదని ఆమె గుర్తుచేశారు. ఫోన్ నెబంర్ రాసిన లబ్ధిదారులు పది డిజిట్ల నెంబర్ రాయాల్సిన చోట పొరపాటుగా తొమ్మిది డిజిట్లు నమోదు చేయడం ఇతర చిరునామాలలో తప్పులు వంటివి దొర్లిన ఘటనలు ఉన్నాయని ఈ కారణం చేత పలు చోట దరఖాస్తుల వెరిఫికేషన్ సర్వేకు కొన్ని ఇబ్బందులు చోటు చేసుకొంటున్నాయని ఆమె తెలిపారు. అయినా వాటిని అధిగమించి సర్వే వందశాతం పూర్తయ్యేందుకు తమ వంతు ప్రయత్నాలు తాము చేస్తున్నామన్నారు. తమ సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 17,718 దరఖాస్తుల రాగా వాటిలో 14878 దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తి చేశామన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి 1705 దరఖాస్తులు రాగా వాటిలో 1675 పూర్తి చేసేశామని ఆయన వెల్లడించారు. పెండింగ్ దరఖాస్తుల వెరిఫికేషన్ కొంతమేరే ఉందని ఆమె తెలిపారు. వాటిని కూడా త్వరలోనే పూర్తిచేస్తామన్నారు.

# తాగునీటి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి

## జలమండలి ఎండికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: వేసవి కాలం రానున్న నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో నెలకొన్న తాగునీటి సరఫరా సమస్యలతో పాటు పొంగిపొర్లుతున్న డ్రైనేజ్ సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు ఎండి అశోక్ రెడ్డిని కోరారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను కొంతమేరకు చేపట్టి మిగతా పనులను పెండింగులో పెట్టారనీ సత్వరం పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. పలు ప్రాంతాల్లో తాగునీటిలో మురుగునీరు కలిసి సరఫరా అవుతుందని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూకట్ పల్లి డివిజన్ జలమండలి అధికారులకు స్థానిక సమస్యలపై ఎక్కటికప్పుడు పిర్యాదు చేస్తున్నప్పటికీ నిధులకొరతతో పనులు జరగడంలేదని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిధులను మంజూరు చేయాలని కోరారు. గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో తాగునీటి పైప్లైన్ ఆధునీకరణ, రిజర్వాయర్ల నిర్మాణం వంటివి పూర్తి చేయడం జరిగిందన్నారు. అరకొరగా మిగిలిన చిన్నపాటి పనులను కూడా ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జలమండలి ఎండీ ప్రత్యేక చొరవ తీసుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించి వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, సబియా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

## సీసీ రోడ్డు పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం శంకుస్థాపన



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శిల్ప గార్డెన్స్, క్రాంతి వనం, కె ఎన్ ఆర్ ప్రైడ్ కాలనీలలో రూ.98 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. కాలనీలు, బస్తీలను చిత్తశుద్ధితో అభివృాఎద్ధి చేస్తున్నామని అన్నారు. శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృాఎషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు లక్ష రూపాయల చెక్కును అందజేసిన జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భూ సర్వే పనులలోనే కాదు,సామాజీక సేవా కార్యక్రమాల్లోసైతం తాము ముందుంటామని చాటిచెప్పారు హైదరాబాద్ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ సిబ్బంది వారి సేవాభావం ఎంతో అభినందనీయమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం హైదరాబాద్ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి,నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని న్యూఢిల్లీ కి తమవంతు సహాయంగా ఫ్లాగ్ డేను పురస్కరించుకుని లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ చెక్కుతోపాటు అదనంగా పేద విద్యార్థులకుగాను పరీక్షలకోసం ఉపయోగపడేవిధంగా ఏగ్జామినేషన్ -రైటింగ్ ప్యాడ్,పెన్,500 ప్యాడ్‌లనుకూడ జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఉద్యోగ విధి నిర్వహణ తోపాటు ఇలాంటి సామాజీక సేవా కార్యక్ర మంలో కూడా తమ సర్వేయర్లు ముందుంటారని జిల్లా సర్వే అధికారి వి. శ్రీరాం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే శాఖ సర్వేయర్లు, ప్రభుత్వ పనులతోపాటు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుకు రావడం ఎంతో అభినందనీ యమన్నారు. విందులు,వినోదాలకన్న ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంవల్ల ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మానవ సేవే -మాధవ సేవగా భావించి, ప్రతి ఉద్యోగులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కోటాజీ, జి. ఆశన్న,జిల్లా సర్వే సిబ్బంది అనంత్‌రెడ్డి,రాజేష్, సుధాకర్, వెంకటేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీలో అపోలో నూతన ఫార్మసీ

## ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అపోలో ఫార్మసీ సేవలు అమోఘమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని చిత్ర పురి కాలనీ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో ఫార్మసీని మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అపోలో ఫార్మసీలో అన్ని రకాల మందులు దొరుకుతాయని,అంతేకాకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి సేవలందిస్తుందన్నారు.ఈ సందర్భంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఓలు రామ్ మోహన్, ప్రసాద్, రెడ్డప్ప రెడ్డి, మేనేజర్లు కృాఎష్ణ, నాగరాజు, డీజీఎంలు రామ్ కుమార్, సుబ్బారెడ్డి, గంగిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దార్గుపల్లి నరేష్, ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్, నగర మేయర్లను ప్రత్యక్షంగా ప్రజలే ఎన్నుకోవాలి

## • చట్టాన్ని పునరుద్ధరించాలి • లోక్‌సత్తా పార్టీ డిమాండ్ • రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో మున్సిపాలటీల పదవీ కాలం ఈ నెలతో ముగియడంతో చైర్మన్, వార్డు సభ్యుల పదవీకాలం పూర్తవుతున్నా ప్రభుత్వం ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టకపోవడం విచిత్రంగా ఉందని, త్వరలో జరిగే ఎన్నికలలో మునిసిపల్ చైర్మన్‌లను, నగర కార్పొరేషన్ మేయర్లను ప్రత్యక్షంగా ప్రజలే ఎన్నుకొనేలా చట్టాన్ని పునరుద్దరించాలని తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేసారు. మరోవైపు గ్రామ పంచాయతీలలో పర్సన్ ఇన్‌చార్జుల పాలన మొదలై సంవత్సరం కావొస్తున్నా ఎన్నికల ఊసెత్తని ప్రభుత్వ వైఖరి అయ్యిందని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాసు అన్నారు. గతంలో మూడు సార్లు 1987-1992, 1992-1997 మరియు 1997-2002 వరకు మునిసిపల్ చైర్మన్ పదవికి గ్రామ సర్పంచ్ మాదిరిగా పట్టణ ప్రజలు ప్రత్యక్షం గా చైర్మన్‌ని ఎన్నుకునేవారని అదే విధంగా నగర మేయర్‌ను ప్రత్యక్షంగా నగర ప్రజలు ఎన్నుకునేవారని అయితే గత ప్రభుత్వాల స్వార్థ, ధన రాజకీయాల మూలంగా అదికార క్రీడల నేపథ్యంలో చైర్మన్ పదువులు వేలం పాటలకు దారితీశాయని స్థానిక ప్రభుత్వాల మనుగడ ప్రష్నార్థకయ్యిందన్నారు. ఏ మాత్రం రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాల్సిన అవసరం లేదని త్వరలో జరిగే ఎన్నికలలో మునిసిపల్ కౌన్సిల్ చౌర్మన్లను, నగర కార్పొరేషన్ మేయర్లను ప్రత్యక్షంగా ప్రజలే ఎన్నుకొనేలా చట్టాన్ని పునరుద్దరించాలని తుమ్మనపల్లి డిమాండ్ చేసారు. ఈ మేరకు బహిరంగ లేఖ ద్వారా ముఖ్యమంత్రిని కోరామని సకాలంలో ప్రభుత్వం స్పందించకపోతే లోక్‌సత్తా పార్టీ ప్రజా సంఘాలతో కలిపి ఉద్యమ రూపాన్ని ఎంచుకుంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు మల్లాది కిషోర్, కారుమంచి గణేష్, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వంశీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం కొత్త అధ్యక్షుడికి సన్మానం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద హయత్ నగర్ ముదిరాజ్ సహకార సంఘం నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకిటి బాలరాజ్ ముదిరాజ్ ను సోమవారం కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో హయత్ నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షుడు పరందస్వామి, అధ్యక్షుడు ఎర్ర రవీందర్, ఉప అధ్యక్షుడు జోరల నాగభూషణం, ప్రధాన కార్యదర్శి దాసర మోని శ్రీధర్ ముదిరాజ్, ట్రెజరర్ పిట్టల జంగం ముదిరాజ్, ప్రచార కమిటీ కార్యదర్శి బి.మార్కండేయ, కార్యవర్గ సభ్యులు బట్టీల బాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి రేషన్ కార్డులు-ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను జారీ చేస్తామని,కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారంచుట్టిందని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియఅని,చివరి లబ్దిదారులవరకు అందిస్తామని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డితోకల్సి జిహెచ్ఎంసి హైదరాబాద్ నగర పరిధిలో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై జిహెచ్ఎంసి కమీషనర్ ఇల్లంబర్తి,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,జోనల్ కమీషనర్లు,ఆయా ఉన్నతాధికారులతో సమీక్షించి, తగిన దిశ,నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులకోసం ఏవరుకూడా ఆందోళన చెందాల్సిన అవసరంలేదని,అర్హులైన అందరికి రేషన్‌కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలం ఉన్న వారితోపాటు ఇంటి స్థలంలేనివారికికూడ ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని, జిల్లాలోని మీ సేవలో 2,05,019 మంది సభ్యులు మార్పులు,చేర్పులకోసం,ధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న 1,22,255 దరఖాస్తులనుకూడా అర్హత ప్రమాణాల ప్రకారం పరిశీలిస్తారని ఆయన చెప్పారు. ప్రస్తుతం కులగణన జాబితా పరిధిలోకి రానివారు ఇప్పటికే సమర్పించిన సభ్యుల చేరిక దరఖాస్తు (కొత్త కేసులు ,పైన పేర్కొన్న జాబితాలో ఏది పరిధిలోకి రానివారు) కొత్త రేషన్ కార్డులకోసం వార్డు సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని,తాజా దరఖాస్తులను సమర్పించ్చని,వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు గతంలో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులను దరఖాస్తులనుకూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమీషనర్ ఇల్లంబర్తి,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి,జోనల్ కమీషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్,అనురాగ్ జయంతి,ఆపూర్వ చౌహాన్,వెంకన్న,ఉపేందర్‌రెడ్డి, రవికిరణ్, అడిషనల్ కమీషనర్లు అలివేలు మంగ తయారు, శివకుమార్ నాయుడు, సంబంధిత అధికారులు,రెవెన్యూ డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ట్రాఫిక్ రద్దీకి చర్యలు తీసుకోవాలి'-గోపరాజు రవికుమార్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ःనగరంలో ఎటూ చూసినా ట్రాఫిక్ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్ తగ్గేఅంశాలపై దృష్టినిల్పాలని తెలుగు రాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోపరాజు రవికుమార్ ఓ పత్రికాప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ట్రైనింగ్ లేకుండా లైసెన్స్ ఇవ్వడం మానివేయాలని, 60యేళ్ళు పైబడిన బీపీ షుగర్ ఉన్నవారికి ఫిజికల్ ఫిట్‌నెస్ లేనివారికి వెహికల్స్ నడిపే అవకాశాలు ఇవ్వొదని రవికుమార్ సూచించారు. కొందరు వాహనదారులు అంబులెన్సులకు కూడా దారి ఇవ్వకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. త్రిబుల్ రైడింగ్‌ను కఠినంగా నిలిపివేయాలని తెలిపారు. కెమరాలతో అత్యుత్సాహంతో వాహనదారులపై చిన్నచిన్న తప్పులకు, అవి తప్పులా కాదా అని సరిచూసుకోకుండానే చలాన్ల బిల్లులు మెసేజ్‌లు పంపవద్దని అది వాహనదారులపై భారం పడుతుందన్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేదుకు ట్రాఫిక్ పోలీసులు , వ్యవస్థ ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టాలని రద్దీని, ప్రమాదాలను తగ్గించాలని రవికుమార్ సూచించారు.

# నిజాంపేట్ కార్పొరేషన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా అభివృద్ధి : ఎమ్మెల్యే వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో నిజాంపేట్ కార్పొరేషన్ ను మోడ్రన్ కార్పొరేషన్ గా అభివృాఎద్ధి చేశామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు 8.69 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సిసి రోడ్డు, బీటీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి భవ్యస్ ఆనందం అపార్ట్మెంట్ నుంచి హిల్ కౌంటి (2.80 కోట్లు) వరకు సీసీ రోడ్డు, హిల్ కౌంటి నుంచి రాజీవ్ గాంధీ నగర్ (1.89 కోట్లు) వరకు సీసీ రోడ్డు, వార్డ్ నెంబర్ 15,16, 20 పరిధిలోని జయదీపిక ఎంక్లేవ్, నుంచి పూజిత ఎంక్లేవ్ (1.20 కోట్లు) వరకు చేపట్టనున్న సిసి రోడ్డు పనులు, తెలుగు యూనివర్సిటీలో (1.20 కోట్లు) చేపట్టనున్న బీటీ రోడ్డు పనులు, ప్రగతి నగర్ ప్రధాన రహదారిలో (80 లక్షలతో) చేపట్టనున్న బీటీ రోడ్డు పనులు, ప్రగతి నగర్ కమాన్ నుంచి శ్రీకృాఎష్ణ కాలనీ మీదుగా లోహిత అపార్ట్మెంట్ వరకు (80 లక్షలతో) చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లపై కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించి, ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్ళామని, దీనిలో భాగంగా హైదరాబాద్ నగరంలోనే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను మోడ్రన్ కార్పొరేషన్ గా కోట్లాది రూపాయల నిధులతో అభివృాఎద్ధి పరచామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ఆగం రాజు, ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘువేందర్ రావు, బొర్ర దేవి చందు, రవి కిరణ్, పైడి మాధవి, కో ఆప్షన్ సభ్యులు ఏనుగు అభిషేక్ రెడ్డి, సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, జశ్వంత్, బొబ్బ శీను, నాయకులు ఆనంద్ రెడ్డి, కుమార్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు విష్ణువర్ధన్, ఎస్.కె. ఖాన్, స్వామి, షేఖ్ సలీం, విద్యాసాగర్, సాంబశివరెడ్డి, వైయస్సార్, బిక్షపతి, దశరథ్, మహిళా నాయకురాలు స్వర్ణ, కృాఎష్ణ మంజరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి మూల స్తంభం మీడియా రంగం

## -రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజాస్వామ్యంలో త్యంత ప్రాధాన్యంగల వ్యవస్థ అంటే మీడియా రంగంఅని, ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా మీడియా రంగం నిలుస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ప్రజలకు,పాలకులకు వారధిగా నిలబడి, ఏప్పటికప్పుడు సమాచారంను ప్రజలకు అందించడం ఎంతో గొప్ప విషయమని ఆయన చెప్పారు. పెరుగుతున్న టెక్నాలజీకిక అనుగుణంగా మీడియా రంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని రిపోర్టర్లు పనిచేయడం ఎంతో ప్రశంసనీయమన్నారు. సోమవారం రాజ్‌భవన్‌లో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (జాట్)2025 డైరీని రాష్ట్ర గవర్నర్ లాంఛనంగా ఆవిష్కరించారు. అనంతరం జర్నలిస్టు స్టేట కమిటీతో ప్రత్యేకంగా రాష్ట్ర గవర్నర్ చర్చించారు. అత్యాధునీక టెక్నాలజీని అందుకునిప్రింట్,ఏలక్ట్రానిక్ మీడియను దాటేసి డిజిటల్ రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను రాష్ట్ర గవర్నర్ అభినందించారు. ఏటువంటి లాభపేక్ష లేకుండా సమాజ సేవలో నిరంతరం పనిచేస్తున్న విలేకరులు సమాజానికి ఎంతో ఆదర్శప్రాయులని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ పేరు,పేరున అందరిని పలకరించి,మీడియా రంగంలో వస్తున్న మార్పులు,సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగుడాకుల బాలస్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూలూరి రమేష్, నాయకులు చిలుకూరి అఖిలేష్,ఆశోక్,అనిల్,మోహన్,తిరవులేష్,రాఘువేంద్ర గౌడ్,గిరిధర్‌చారి,కిశోర్,సత్యం, దుర్గా ప్రసాద్,రాంమోహన్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండీఏ కమిషనర్, జలమండలి ఎండీ జాయింట్ ఇన్‌స్పెక్షన్

● కోకాపేట్, నియోపోలిస్ ప్రాంతాల్లో పర్యటన ● నియోపోలిస్‌లో రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రణాళికలు ● రిజర్వాయర్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎండీ







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.. సోమవారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాల్లో హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి పర్యటించారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో నీటి అవసరాల దృష్ట్యా.. రిజర్వాయర్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకుని ఖానాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు తరలించడానికి.. నియోపోలిస్ లో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పంప్ హౌజ్, స్థానిక అవసరాల కోసం రిజర్వాయర్ నిర్మాణానికి స్థలం కావాలని కోరారు. అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా పరిసర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.తర్వాత ఖానాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మంజీరా, కృష్ణా, గోదావరి పథకాల ద్వారా ఎక్కడి నుంచి వచ్చే నీటినైనా ఇక్కడ నుంచి గ్రావిటీ ద్వారా నగరానికి సరఫరా చేసే అవకాశం ఉన్నందున.. భవిష్యత్తు అవసరాల కోసం ఇక్కడ రిజర్వాయర్, నీటి శుద్ధి కేంద్రాలు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అనంతరం గండిపేట్ నుంచి ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్ వరకు ఉన్న కాండ్యూట్ ని ఎండీ పరిశీలించారు. కాండ్యూట్ కు రెండు వైపులా మెయింటెనెన్స్ రోడ్లు ఉన్నందున, ఆ భాగం వరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడక్కడ జరుగుతున్న కాండ్యూట్ లీకేజీలను గమనించి.. వెంటనే వాటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో ఎక్కడైనా కాండ్యూట్ కబ్జాకు గురైనట్లు గమనిస్తే, జలమండలి విజిలెన్స్ అధికారుల సాయంతో తొలగించాలని పేర్కొన్నారు. తర్వాత కోకాపేట్ గ్రామంలోని జలమండలి రిజర్వాయర్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ప్రెజర్ ఫిల్టర్స్ ను పరిశీలించారు. ఫిబ్రవరి 15 లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ ఫిల్టర్స్ ద్వారా నేరుగా కాండ్యూట్ నుంచి నీటిని సేకరించి శుద్ధి చేసి పరిసర ప్రాంతాలకు సరఫరా చేసే వెసులుబాటు ఉందన్నారు. వేసవి అవసరాల కోసం ఇక్కడ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎం రవీందర్ రెడ్డి, జీఎంలు, డీజీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడిని తగ్గించేది చాక్లెట్

రచయిత యండమూరి వీరేంద్రనాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా చాక్లెట్లను తయారు చేయడం అభినందనీయమని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 లోని దసపల్ల హోటల్ లో హెటాఫీ డైమండ్ క్యాండి నీ ఆయన ప్రముఖ వైద్యురాలు పద్మశ్రీ మంజుల అనగాని తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యండమూరి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో ఆరోగ్యాలను పాడుచేసే, చెడగొట్టే ఆహార పదార్థాలు తయారవుతున్నాయని అలాంటివి కాకుండా ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా ఇష్టంగా తినే చాక్లెట్లను ఆరోగ్యాలను పాడు చేసే విధంగా కాకుండా మెరుగుపరిచే విధంగా తయారు చేయడం నిజంగా అభినందనీయం అన్నారు. హెటాఫీ క్యాండీ అధినేత ఎస్. సృజన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా పిలుపు మేరకు ప్రపంచ స్థాయి చాక్లెట్ లను దేశం మొత్తం అందించేందుకు ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. కాన్ఫెక్షనరీ రంగంలో స్వదేశీ ఉత్పాదనగా ఇప్పటికే హెటాఫీ క్యాండీ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ క్యాండీ పై క్లినికల్ ట్రయల్స్ జరిగి యూఎస్ఏ నుంచి ఎఫ్డియే అప్రూవల్ కూడా పొందిందని తెలిపారు. ప్రతిరోజు ఓ క్యాండీ తినే వాళ్ళకి గ్యాస్ట్రిక్, బ్లోటింగ్ వంటి సమస్యలు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దిలీప్ భానుశాలి, పద్మశ్రీ గ్రహీత మంజుళ అనగాని, ఇండియన్ డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సతీశ్ కుమార్ రెడ్డి, భారత ఫిజిషియన్స్ అసోసియేషన్ ప్రెసిడెండ్ డా. జి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన సిటీ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

క్రీడా పోటీలను ప్రారంభించిన సైనా నెహ్వాల్- పి.కశ్యప్-సి.వి.ఆనంద్‌లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ -2025ను భారత బ్యాట్‌మెంట్ క్రీడాకారులు సైనా నెహ్వాల్,పి. కష్యప్‌లు పాల్గొని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌తోకల్సి సోమవారం ఉదయం గోషామహల్ పోలీస్ స్టేడియంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్‌ను అతిథులు సైనా నెహ్వాలపి. కష్యప్, నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌లుకల్సి క్రీడా పోటీల జెండాను ఏగురవేయడమేగాక, ఆకాశంలోకి పావురాలను ఏగురవేసి,పోలీస్ క్రీడా జ్యోతి ప్రజ్వలనను గావించారు. ఈ క్రీడా ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఏర్పాటు చేసిన క్రీడలను,ఆటలనుకూడ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,నగర ట్రాపిక్ అదనపు సి.పి. పి. విశ్వప్రసాద్, సి,ఏ.ఆర్. హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి, ఇతర విభాగాల అధికారులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## భారతదేశంలో ఎం.ఈ.టి రంగానికి ప్రపంచ స్థాయి ప్రతిభను

# అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తోన్న నామ్‌టెక్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్: నామ్టెక్ (న్యూ ఏజ్ మేకర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) తమ ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ మాస్టర్స్ ప్రోగ్రామ్ - స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లాస్ 2024 యొక్క మొదటి గ్రాడ్యుయేషన్ వేడుకను ఇటీవల గాంధీనగర్లోని మహాత్మా మందిర్ కన్వెన్షన్ ఎగ్జిబిషన్ సెంటర్లో నిర్వహించింది. స్నాతకోత్సవ వేడుక సందర్భంగా, ఇన్స్టిట్యూట్ 53 మంది విద్యార్థులకు పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా మొదటి తయారీ, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ ఎక్స్పో జరిగింది, ఇది వినూత్నమైన మరియు అత్యాధునిక డిజిటల్ టెక్నాలజీలను ప్రదర్శించింది, హాజరైన వారికి తయారీ మరియు ఇంజనీరింగ్ యొక్క భవిష్యత్తు గురించి సమగ్ర అవగాహన కల్పించింది. ఉద్భవిస్తున్న సాంకేతికతల పట్ల ఆసక్తి కలిగించటం మరియు అత్యాధునిక పరికరాలను ఉపయోగించడాన్ని ప్రదర్శించడం ఈ ఎక్స్పో లక్ష్యం అని హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఒక ప్రకటన విడుదల చేశారు.కాన్వొకేషన్ మరియు ఎం. ఈ.టి ఎక్స్పోకు ముఖ్య అతిథిగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ ఛైర్మన్ మరియు భారతదేశ మంగళయాన్ మిషన్ రూపశిల్పి డాక్టర్ కె రాధాకృష్ణన్ హాజరుకాగా ప్రస్తుతం నీతి ఆయోగ్ విశిష్ట సభ్యురాలు , ఇంటెల్ దక్షిణాసియా మాజీ ఉపాధ్యక్షురాలు మరియు ఎండి, నాస్కామ్ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి దేబ్జాని ఘోష్; విశిష్ట హోమీ బాబా చైర్ ప్రొఫెసర్ , అణుశక్తి విభాగం డాక్టర్ కె ఎన్ వ్యాస్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. తన కాన్వొకేషన్ ప్రసంగంలో డాక్టర్ కె రాధాకృష్ణన్ మాట్లాడుతూ తయారీ మరియు ఇంజనీరింగ్ రంగాలకు అధిక ప్రమాణాలతో కూడిన నైపుణ్యం సాధించడంపై నామ్టెక్ దృష్టి సముచితం మరియు ప్రశంసనీయమన్నారు. నామ్టెక్ మొదటి కాన్వొకేషన్ గురించి నామ్టెక్ డైరెక్టర్ జనరల్ అరుణ్కుమార్ పిళ్లై నామ్టెక్ గ్రాడ్యుయేట్ల తొలి బ్యాచ్ను ఉద్దేశించి మాట్లాడుతూ , నేటి కంటే తెలివైన, సురక్షితమైన మరియు న్యాయమైన భవిష్యత్తును నిర్మించడానికి మీరు సాధనాలను కలిగి ఉన్నారు. కాబట్టి ధైర్యంగా ఉండండి, ఆసక్తిని ప్రదర్శించండి , అడ్డంకులను అధిగమించి మానవాళికి సేవ చేయండి అని స్ఫూర్తిని కలిగించారు.

# కరాటేలో విజేతగా నిలిచిన సాత్విక్ అభిషేక్ !





ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః సాత్విక్ అభిషేక్(6వ తరగతి, 12సంవత్సరాల వయస్సు, చాణిక్య హైస్కూల్, నిర్మల్). కరాటేలో విజేతగా నిలిచి కాంస్యపతకాన్ని సాధించాడు. తల్లిదండ్రులు ప్రేమ్‌కుమార్,ప్రియదర్శిని.కరాటే అకాడమీ (మాస్టర్ ః భూషణ్,నిర్మల్)లో సాత్విక్ అభిషేక్ కరాటే శిక్షణ పొందుతున్నాడు. గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియంలో జరుగుతున్న జేకేఏ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ అండర్ 12 కేటగిరిలో సాత్విక్ అభిషేక్ కాంస్యపతకం(బ్రాంజ్ మెడల్)సాధించాడు. సాత్విక్ తల్లిదండ్రులు ప్రేమ్‌కుమార్, ప్రియదర్శిని ఓ పత్రికాప్రకటనలో తమ కుమారుడు సాత్విక్ అభిషేక్ సాధించిన విజయం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## ఆర్.ఆర్.బి.-ఎస్.ఎస్.సి.-బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సులకు ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం-జి. ఆశన్న



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇందు మూలంగా తెలియ జేయడ మేమనగా ఈనెల 20వ తేదినుంచి ఫిబ్రవరి,9వ తేదివరకు ఆర్.ఆర్. బి.,ఎస్.ఎస్.సి.,అండ్ బ్యాంకింగ్ రిక్రూట్‌మెంట్ ఫౌండేషన్ కోర్సులో ఉచితంగా కోచింగ్‌ను ఇవ్వను న్నట్లు, జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదిన తెలంగాణ రాష్ట్రంలోని 12 బి.సి. స్టడీ సర్కిల్స్‌లో ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు ఈనెల 20వ తేదినుంచి ఫిబ్రవరి,9వ తేదివరకు తమ వెబ్‌సైట్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రెండు లక్షలలోపు ఉండాలని, అభ్యర్థుల ఏంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్,ఇంటర్మీడియేట్ అండ్ డిగ్రీ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఫిబ్రవరి,12వ తేదినుంచి 14వ తేదివరకు ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యావంతులై విజేతలుగా నిలవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ 040-24071178 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సమస్యను పరిష్కరించండి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : తాగునీటి, భూగర్భడ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ ఐఏఎస్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో సఫ్దార్‌నగర్ ఇ బ్లాక్‌లో తాగు నీటి సమస్య వుందని, భూగర్భ డ్రైనేజీ సమస్యలపై నిధులు కేటాయించాలని కార్పొరేటర్ జలమండలి మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

## అయ్యప్ప కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి : ఎమ్మెల్యే కెపి వివేకానంద్



గాజులరామారం మేజర్ న్యూస్ : అయ్యప్ప కాలనీ అభివృాఎద్ధికి ఎల్లవేళలా కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. సోమవారం 125 గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడా అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి కాలనీలోని పార్కును సుందరీకరించి అభివృాఎద్ధి పరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను కోట్లాది రూపాయలతో అభివృాఎద్ధి పరచామని, అదేవిధంగా ఈ పదేళ్ల కాలంలో మెట్ కాని గూడ ప్రాంతాన్ని ఎంతో అభివృాఎద్ధి పరిచామన్నారు. రానున్న రోజుల్లో కాలనీ అభివృాఎద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సంక్షేమ సంఘం సభ్యులు రవిశంకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సిహెచ్. పూర్ణ, నరేంద్రనాథ్ సర్కార్, బి. రాజేశ్వర్, ఏ. ఆర్ సి రెడ్డి మోహన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రవికుమార్ గియ్యర్, ఆనంద్, జయరాం, కిరణ్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రమేష్‌కు ఘనంగా నివాళులు -సంతాపం తెలిపిన ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: అమీర్‌పేట ప్రాంతంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ప్రముఖ తెలుగు దినపత్రిక విలేకరి ఎర్రం రమేష్‌కు పలువురు ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నేతలు, వివిధ పత్రికలు, ఛానళ్ల రిపోర్టర్లు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి వెంగళరావునగర్‌లోని రమేష్ ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రమేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు మామిడి సోమయ్య జర్నలిస్టు రమేష్ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన తోపాటు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి గోపాల్ తదితరులు నివాళులర్పించారు. వీరితోపాటు రమేష్ పనిచేస్తున్న పత్రిక యాజమాన్యం తరపున ఆ సంస్థ ప్రతినిధులు, నెట్‌వర్క్ ఇంచార్జి, పలువురు రిపోర్టర్లు, సిబ్బంది, జూబ్లీహిల్స్ నియోజకవర్గ వివిధ జర్నలిస్టు సంఘాల నేతలు, పలు పత్రికలు, ఛానళ్ల రిపోర్టర్లు రమేష్ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాగా రమేష్ భౌతిక కాయాన్ని సోమవారం వెంగళరావునగర్‌లోని ఆయన ఇంటివద్ద కొద్దిసేపు ఉంచి, అక్కడి నుండి అంత్యక్రియల కోసం సాయంత్రం ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా జొన్నల గడ్డకు తరలించారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మేయర్





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబన తో మరింత ఉన్నతంగా ఎదగాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆకాంక్షించారు. సోమవారం ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మేయర్ ప్రారంభించారు.

ఎన్.బి.టి నగర్ ఎస్ ఎల్ ఎఫ్ -5 గణేష్ ఎస్ హెచ్ జి గ్రూప్ నకు రూ.10 లక్షల బ్యాంక్ లింకేజి రుణం మంజూరు కాగా, అందులో రూ.5 లక్షల తో ఐదు మంది మహిళలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసుకున్నారు. అట్టి క్యాంటీన్ ను ప్రారంభించిన మేయర్ మాట్లాడుతూ... మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతను ప్రోత్సహించడానికి, స్త్రీలకు ఆర్థిక స్వావలంబన అందించడానికి ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ క్యాంటీన్ లతో స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించడానికి, సమాజంలో తమ స్థానం మరింత బలోపేతం చేసుకునేలా ఈ కార్యక్రమం సహాయ పడుతుందన్నారు. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించడానికి ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, యు సి డి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, డిసీలు ప్రశాంతి, రజినీకాంత్ రెడ్డి, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆశా వెరోనికా, సి ఓ లు, ఆర్ పి లు, ఎస్ ఎల్ ఎఫ్ లీడర్లు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వకర్మ సొసైటీ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ



కొంపల్లి మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీడిమెట్ల గ్రామానికి చెందిన శ్రీ విశ్వకర్మ సొసైటీ, శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కె. శేఖర్ చారి, ప్రధాన కార్యదర్శి సంతోష్ చారి, ఉపాధ్యక్షులు జె. అశోక్ చారి (బిల్లన్న), కార్యనిర్వాహకులు జేపీ. మల్లేష్ చారి, జె. యాదగిరి చారి, కమిటీ సభ్యులు గరుడా చారి, సాయిబాబా చారి, మోహన్ రావు చారి, జె. గోపాల్ చారి, కృాఎష్ణమాచారి, కె. వెంకటేష్ చారి, ఎన్. లక్ష్మణాచారి, శివశంకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రమేష్ కుటుంబానికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయం



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రమేష్ కుటుంబానికి అయ్యప్ప సంక్షేమ సంఘం వారి ఆర్థిక సహకారంతో ఇద్దరు ఆడపిల్లలకు ఒక్కొక్కరికి రూ. 50 వేల రూపాయల చొప్పున ఇద్దరికీ కలిపి రూ. 1లక్ష రూపాయలను ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని అయ్యప్ప సంక్షేమ సంఘం అధ్యక్షుడు, లైన్ కెల్లా వెంకట్రావు, ట్రెజరర్ సిహెచ్ అనంత, సెక్రటరీ జి.సత్యనారాయణ, సభ్యులు వెంకటేష్, రాంబాబు చేతులు మీదుగా అందజేయడం జరిగింది.

## ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు



కొంపల్లి మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 132 జీడిమెట్ల డివిజన్ వెంకటేశ్వర కాలనీ (వెస్ట్) నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన ఎం. నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ చక్రవర్తి, కార్యవర్గ సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు కాలనీ వేగవంతంగా అభివృాఎద్ధి చెందుతుందన్నారు. వెంకటేశ్వర కాలనీ (వెస్ట్) అభివృాఎద్ధికి నా వంతు సహాయ, సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గం పేర్లతో రూపొందించిన లెటర్ హెడ్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివాధన్, సభ్యులు శ్రీశైలం, రమేష్, మారుతి, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.